

పూజలు నిర్వహిస్తున్న ఆలయ ఫౌండర్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

వైభవంగా పెద్దమ్మ తల్లి వార్షిక రథోత్సవం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి వార్షిక రథోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతించారు. అనంతరం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచన, పంచగవ్యప్రాశన, ధ్వజారోహణం, చండీ పారాయణాలు, వేద పారాయణాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించారు. ఈ నెల 4న రథసప్తమిని పురస్కరించుకొని అమ్మవారికి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



అనిల్‌కుమార్‌ను సన్మానిస్తున్న బస్తీవాసులు, కమిటీ నేతలు

సింగాడబస్తీ అధ్యక్షుడిగా అనిల్‌కుమార్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10 లోని సింగడా బస్తీ అధ్యక్షుడిగా బస్తీ నేత జవ్వాది అనిల్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం బస్తీలో జరిగిన కార్యక్రమంలో బస్తీ సీనియర్ నేతలు, కమిటీ నేతలు బస్తీ అధ్యక్షుడిగా అనిల్‌కుమార్‌ను ప్రకటించారు. బస్తీ ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదల చేయగా ఎవరూ నామినేషన్ వేయకపోవడంతో అనిల్‌కుమార్ ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు బస్తీ పెద్దలు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా సతీష్, ఉపాధ్యక్షుడిగా గంగరాజు, సలహాదారుగా ఎస్ఎన్.మూర్తి, సంయుక్త కార్యదర్శిగా సుధీర్ నియమితులయ్యారు. అనిల్‌కుమార్‌తో పాటు నూతన కమిటీ సభ్యులను బస్తీవాసులు సన్మానించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ బస్తీలో పెండింగ్ చాలా సమస్యలు ఉన్నాయని వాటని ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ముదిరాజ్ చైతన్య వేదిక అధ్యక్షుడు శివ

ముదిరాజులను బీసీ-ఏ జాబితాలో చేర్చాలి

● ముదిరాజ్ చైతన్య వేదిక అధ్యక్షుడు శివ

పంజాగుట్ట, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో ముదిరాజ్ సామాజిక వర్గానికి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ముదిరాజ్ చైతన్య వేదిక అధ్యక్షుడు శివ ముదిరాజ్ డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల పరిష్కారానికి చేపట్టిన ప్రజా చైతన్య బస్సు యాత్రకు మంచి స్పందన వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పండగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, పండగ సాయన్న, పోలీస్ కిష్టయ్యల విగ్రహాలను ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్టించాలని అన్నారు. బీసీ కార్పొరేషన్‌కు నిధులు పెంచాలని, జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. సమావేశంలో వేదిక ప్రతినిధులు కోట్ల పుష్పలత, లావణ్య, పండుగ రేణుక, కృష్ణ ముదిరాజ్, తాయప్ప, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



ఆడియో సీడీని ఆవిష్కరిస్తున్న జనార్దనమూర్తి, శంకరనారాయణ తదితరులు

కనకదుర్గమ్మపై పాట ఆవిష్కరణ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): హాస్యబ్రహ్మగా ప్రసిద్ధి పొందిన ప్రముఖ పాత్రికేయుడు శంకరనారాయణ కనకదుర్గమ్మపై విశేషమైన భక్తితో వీనుల విందయిన చక్కటి పాటను రాశారని త్యాగరాయగానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అన్నారు. ఇదే కాకుండా శంకరనారాయణ అనేకమంది దేవుళ్ల మీద 35 శతకాలు రాశారన్నారు. శంకరనారాయణ కనకదుర్గమ్మ మీద రాసిన పాట ఆడియో సీడీని త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. జనార్దనమూర్తి మాట్లాడుతూ, ఈ పాటకు పాటల రచయిత, స్వరకర్త రాయారావు విశ్వేశ్వర్‌రావు స్వరకల్పన చేసి అద్భుతంగా గానం చేశారని అభినందించారు. శంకరనారాయణ మాట్లాడుతూ, కనకదుర్గమ్మ అంటే తనకు ప్రత్యేకమైన భక్తి ప్రపత్తులున్నాయన్నారు. పాటను మనస్సుకు హత్తుకునేలా రాయారావు విశ్వేశ్వర్‌రావు స్వరపరచిభక్తి పరవశం పొందేట్లు గానం చేశారన్నారు. ఇందుకు దోర్బల లిఖిత్ మంచి సంగీతం అందించారన్నారు. కార్యక్రమంలో గుండవరపు గీతాదేవి, పేరి అన్నపూర్ణ, శ్రీరామ్ పాల్గొన్నారు.



శత జయంతి సాహితీ మూర్తులు గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ కేవీ రమణాచారి తదితరులు


పబ్లిక్ సర్వీస్ పరీక్షల కోసం మంచి పుస్తకం

● కేవీ రమణాచారి

ఖైరతాబాద్ ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): తాను ఐఏఎస్ కావడానికి సహస్ర పూర్ణ చంద్ర సాహితీ వేత్త ఎస్వీ సాహిత్య పుస్తకాలు దోహదపడ్డాయని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారులు కేవీ రమణాచారి అన్నారు. ఆదివారం యువభారతి సాహితి సాంస్కృతిక సంస్థ, నవ్య సాహితి సమితి ఆధ్వర్యంలో లకడీకపూల్ ఐఐఎంసీ కళాశాలలో 'తెలుగు వెలుగు' కార్యక్రమం నాలుగవ సమావేశం జరిగింది. ఇందులో ఆచార్య ఎస్వీ రామారావు రచించిన శత జయంతి సాహితీ మూర్తులు గ్రంథాన్ని రమణాచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ పుస్తకం పబ్లిక్ సర్వీస్ పరీక్షలు రాసేవారికి చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన నాలుగు ప్రాంతాలకు చెందిన కవుల వివరాలున్నాయన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచ తెలుగు మహా సభలు నిర్వహించే స్థాయిలో యువభారతి ఎదిగిందని ప్రశంసించారు. కార్యక్రమంలో శారదా విజయం సాహిత్య రూపకం ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. సభాధ్యక్షులుగా ప్రొఫెసర్ వంగపల్లి విశ్వనాథం వ్యవహరించగా నవ్య సాహితీ సమితి అధ్యక్షుడు డాక్టర్ ఫణీంద్ర, ఆత్మీయ అతిథి, ఐఐఎంసీ ప్రిన్సిపాల్ కూర రఘువీర్, వేమరాజు విజయకుమార్, జీడిగుంట రవీంద్ర, అశ్విని కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సాయి సైబర్ హిల్స్‌లో మట్టి రోడ్డు



గుంతలమయమైన 100 ఫీట్ లింక్ రోడ్డు



సిద్ధి వినాయకనగర్ ప్రధాన రోడ్డు దుస్థితి

రోడ్లు ఇలా.. ప్రయాణం ఎలా?

అధ్వానంగా మారిన కాలనీల రోడ్లు ● పట్టించుకోని అధికారులు

మోతీనగర్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పటంలో ఒక గుర్తింపు ఉన్న మహానగరం కానీ ఐటీ సెక్టార్‌కు కీలకమైన మాదాపూర్ ప్రాంతంలో పలు ప్రధాన రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది. పలు ప్రధాన రోడ్లు బీటలు వాలి గుంతలమయమై దర్శనమిస్తున్నాయి, ఈ రోడ్లపై ప్రయాణించాలంటే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మరి కొన్ని ప్రాంతాలల్లో రోడ్లు లేక మట్టి రోడ్లపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో ఆ ప్రాంత ప్రజలు అవస్థలు పడుతున్నారు. మాదాపూర్‌లోని సాయి సైబర్ హిల్స్, చందా నాయక్ తండా, 100 ఫీట్ లింక్ రోడ్డు, తదితర ప్రాంతాల్లో అసలు రోడ్లు నిర్మాణమే చేపట్టకపోవడంతో ఆ రోడ్లన్నీ గ్రామాల్లో పొలాలకు వెళ్లే రోడ్ల కన్నా దారుణంగా మారాయి. మట్టి రోడ్లపై వాహన రాకపోకలు జరిపే సమయంలో దుమ్ము ధూళితో ఆ ప్రాంతమంతా కాలుష్యం అవుతుంది. దీంతో ఆ ప్రాంతంలో నివసించే ప్రజలు శ్వాస కోస సంబంధిత వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. కేపీహెచ్‌బీ నుంచి పర్వత్‌నగర్ మీదుగా మాదాపూర్‌కు వెళ్లే ఖైతలాపూర్ ఫ్లై ఓవర్ రోడ్డు, సిద్ధి వినాయక నగర్ ప్రధాన రోడ్డు సైతం బీటలు వారి గుంతలమయం కావడంతో నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ రోడ్డుపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి అధ్వానంగా తయారైన రోడ్ల సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రజల కోరుతున్నారు.



చందా నాయక్ తండాలోని మట్టి రోడ్డు దుస్థితి

నాడీ వ్యవస్థ మార్గాల అభివృద్ధికి బ్రెయిన్ ట్యాప్

● టీ హబ్‌లో మెదడు ఫిట్‌నెస్ టెక్నాలజీ ఆవిష్కరణ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): అనేక ఏళ్ల పరిశోధన తర్వాత బ్రెయిన్ ట్యాప్ మెదడును కొత్త నాడీ వ్యవస్థ మార్గాలను అభివృద్ధి చేయడానికి వినూత్న సాధనాన్ని రూపొందించామని బ్రెయిన్ ట్యాప్ (యూఎస్) వ్యవస్థాపకుడు, సహ సీఈవో డాక్టర్ ప్యాట్రిక్ పోర్టర్ అన్నారు. అత్యాధునిక మెదడు ఫిట్‌నెస్ టెక్నాలజీని హైదరాబాద్‌లోని టీ హబ్‌లో ఆదివారం రాత్రి కజకిస్థాన్ గౌరవ కాన్సుల్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్యాట్రిక్ పోర్టర్ మాట్లాడుతూ ఇది మానసిక సమతుల్యతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఒక మార్గంగా మారిందన్నారు. బ్రెయిన్ ట్యాప్ సాంకేతికత శాస్త్రీయ పరిశోధన ఆధారంగా రూపొందించామని తెలిపారు. ఇది విస్తృతమైన క్లినికల్ అధ్యయనాల ద్వారా పరీక్షించారని, పరిశోధనల ప్రకారం.. హృదయ స్పందన వ్యత్యాసం పెరగడం, నిద్ర నాణ్యత మెరుగుపడడం, పారాసింపథటిక్ నాడీ వ్యవస్థ క్రియాశీలత పెరగడం, ఒత్తిడి, ఆందోళన, చిరాకు తగ్గడం, మొత్తంగా మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వంటి ప్రయోజనాలు గుర్తించినట్లు వివరించారు. మనస్సును కేంద్రీకరించడానికి, సంకల్పశక్తిని పెంపొందించడానికి, నిద్రను మెరుగుపరచడానికి, మానసిక అలసటను నివారించడానికి సహాయపడుతుందన్నారు. మెదడు ఫిట్‌నెస్ శక్తిని వినియోగించి మార్గనిర్దేశం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. బ్రెయిన్ ట్యాప్ మానసిక స్పష్టతను పెంచడానికి, ఒత్తిడిని తగ్గించడానికి, సమగ్ర ఆరోగ్యానికి బ్రెయిన్ ట్యాప్ ఉపయోగపడుతుందన్నారు.



మెదడు ఫిట్‌నెస్ టెక్నాలజీ ఆవిష్కరణలో వైద్యులు, నిపుణులు

కార్యక్రమంలో సీఎంఓ సింథియా పోర్టర్, బ్రెయిన్ ట్యాప్ బోర్డు డైరెక్టర్ విశాల్ బైజాల్, చీఫ్ సైన్స్ ఆఫీసర్ (బ్రెయిన్ ట్యాప్, యూఎస్) డాక్టర్ ఫ్రాన్సిస్కో సిద్రల్, నిర్వాణ న్యూరో ప్రైవేట్ లిమిటెడ్ (బ్రెయిన్ ట్యాప్, యూఎస్) సీఓఓ చయాల్ బైజాల్, బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ (బ్రెయిన్ ట్యాప్, ఇండియా) హర్షిల్ మౌన్, న్యూరాలజిస్టు డాక్టర్ ఓం ప్రకాష్, మాజీ ఐపీఎస్, మాజీ డీజీ (జైలు) వీకే సింగ్, రెడ్ క్రాస్ సొసైటీ, తెలంగాణ చైర్మన్ అజయ్ మిశ్రా, ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ డాక్టర్ సుభద్రా జలాలి, అపోలో ఆస్పత్రి ఫిజిషియన్ డాక్టర్ ఆశిష్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన వారు సాంకేతికతను ప్రత్యక్షంగా లైవ్ డెమోలో వీక్షించారు.

అలరించిన త్యాగరాజ కీర్తనలు

● శిల్పారామంలో సంగీతోత్సవానికి హాజరైన గవర్నర్

మాదాపూర్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): త్యాగరాజ ఆరాధనా సంగీతోత్సవం (హెచ్‌టీఏఎంఎఫ్-2025) ముగింపు ఉత్సవాలు మాదాపూర్ శిల్పారామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంస్కృతి ఫౌండేషన్ ప్రసిద్ధ కర్ణాటక వాయులీన విద్వాంసులు, 'నాదసుధార్ణవ' పద్మశ్రీ డా.అన్నవరపు రామస్వామిని గురుసన్మానంతో గౌరవించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ మాట్లాడుతూ.. స్వయంకృషితో వందలాది మంది శిష్యులని తీర్చిదిద్దటంతో కర్ణాటక శాస్త్రీయ సంగీతానికి ఆయన చేసిన అపారమైన సేవలను కొనియడారు. సంస్కృతి ఫౌండేషన్ తరపున గండపెండేరాన్ని బహూకరించారు.

దేశవిదేశాల నుంచి వచ్చిన 600 మందికి పైగా సంగీతకారులు సంప్రదాయ వేదికపై కలిసికట్టుగా త్యాగరాజస్వామి ఘనరాగ పంచరత్న కీర్తనలని ఆలపించారు. హనుమత్సమేత సీతారామలక్ష్మణుల, త్యాగరాజస్వామి ఉత్సవ మూర్తులకి అభిషేకసేవ, ప్రసిద్ధ చిత్రకారులతో గాత్ర చిత్రసమ్మేళనం నిర్వహించారు.

షణ్ముఖప్రియ, హరిప్రియల సుమధురగాత్రం పరిసరాలని భక్తిభావంతో ప్రతిధ్వనింపచేశాయి.



త్యాగరాజ ఆరాధనా సంగీతోత్సవంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక సంచాలకులు మామిడి హరికృష్ణ, ఏఐఆర్‌ఏ యూనివర్సిటీ, కాలిఫోర్నియా సీఈఓ కూచిబొట్ల ఆనంద్‌మోహన్ ఓరుగంటి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

రాయదుర్గం, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): టాటా ఏసీ వాహనాన్ని ఢీకొన్న బైక్ ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం తెల్లవారు జామున జరిగింది. గచ్చిబౌలి ఎస్సై మహేష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... వైజాగ్ ప్రాంతానికి చెందిన ప్రతిభ చందు(25) మసీదుబండలోని మెన్స్ హాస్టల్‌లో ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. ఆదివారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో చందు బుల్లెట్ బైక్‌పై గచ్చిబౌలి వైపు నుంచి మసీదు బండ వైపు వెళ్తుండగా గచ్చిబౌలి స్టేడియం వద్దకు రాగానే టాటా ఏసీ వాహనం డ్రైవర్ సడెన్‌గా యూ టర్న్ తీసుకున్నాడు. దీంతో చందు బైక్ వేగాంగా దూసుకువెళ్లి టాటా ఏసీ వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చందు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైలు కిందపడి ఒకరి ఆత్మహత్య



సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చోటు చేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం... సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం నంబరు 1 లో కాజీపేట్ వైపున ఫుట్‌ఓవర్ బ్రిడ్జి దగ్గర ఆదివారం గుర్తుతెలియని 35 ఏళ్ల వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు దొరకలేదని రైల్వే పోలీసులు తెలిపారు. ఈ వ్యక్తి ఫోటో చూసిన బంధువులు స్నేహితులు ఎవరైన ఉంటే 9440083160 నంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు. కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అనస్థీషియాలజిస్టులు నైపుణ్యం గల వైద్యులు

● మార్చి 22, 23 తేదీల్లో ప్రథమ సమావేశం ● సొప్పా అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): అనస్థీషియాలజిస్టు చాలా నైపుణ్యం కల వైద్యులు, చాలా దేశాల్లో వారికి మంచి గుర్తింపు ఉంది. సమర్థులైన వైద్యులుగా పరిగణిస్తారు. కానీ మనదేశంలో అలా పరిగణించడం లేదని, ఎందుకు ఆ దిశగా దృష్టి సారించడం లేదు అని సొప్పా అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ నూతుల పేర్కొన్నారు. మొదటి సొసైటీ ఆఫ్ పీరియాపరేటివ్ ఫిజీషియన్ అనస్థీషియాలజిస్ట్స్ (సొప్పా) సభ్యుల సమావేశం బేగంపేటలోని అనంత పునరావాస కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ.. మత్తుమందు ఇచ్చే వైద్యుడిని పూర్తి సమర్థుడైన వారిగా పరిగణిస్తారన్నారు. అనస్థీషియా రంగంలో విస్తృతమైన శిక్షణతో పూర్తి అర్హత కలిగిన వైద్యులని, ముఖ్యమైన సంకేతాలను పర్యవేక్షించడం ద్వారా శస్త్రచికిత్స సమయంలో రోగి వైద్య పరిస్థితిని నిర్వహించడానికి వారిని అనుమతిస్తుందన్నారు. శస్త్ర చికిత్స ప్రక్రియ సమయంలో నొప్పి నిర్వహణలో ప్రత్యేకత కలిగిన వైద్యులన్నారు. ఒక అనస్థీషియాలజిస్టు శస్త్రచికిత్సకు ముందు, తర్వాత రోగి సంరక్షణను నిర్వహించే ఒక పీరియోపరేటివ్ వైద్యుడని, పీరియాపరేటివ్‌లో రోగి మొత్తం వైద్య నిర్వహణకు వారు బాధ్యత వహిస్తారని అన్నారు. రోగుల సంరక్షణకు తాము కూడా సమానంగా బాధ్యత వహిస్తామన్నారు. సొసైటీని నమోదు చేశామని, మార్గదర్శకాలను రూపొందిస్తున్నామని డాక్టర్ రాజనర్సింగ్‌రావు తెలిపారు. సొప్పా, ఏఐజీ సంయుక్తంగా మార్చి 22, 23 తేదీల్లో హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో ప్రథమ పీరియాపరేటివ్ మెడిసిన్ కాన్‌క్లేవ్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో మూడు వేల మందికి పైగా అనస్థీషియాలజిస్టులు, భారతదేశంలో లక్ష మంది ఉన్నారన్నారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలజిస్ట్స్ 30 వేల మంది సభ్యులను కలిగి ఉన్నారని తెలిపారు.

ఇది చాలా ముఖ్యమైన, క్లిష్టమైన వైద్య రంగమన్నారు. ఈ సందర్భంగా వైద్యులు రాజా నర్సింగ్‌రావు, కళ్యాణి, ఎం చంద్రశేఖర్, ఆర్ గోపీనాథ్, పి.సురేంద్ర, మణిమాలరావులతో కలిసి ఆయన మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసిఐ) కి విజ్ఞప్తి చేశారు.



బేగంపేటలోని అనంత పునరావాస కేంద్రంలో మొదటి సొసైటీ ఆఫ్ పీరియాపరేటివ్ ఫిజిషియన్ అనస్థీషియాలజిస్ట్స్ (సొప్పా)లో పాల్గొన్న సభ్యులు



టీపీసీసీ ఆధ్వర్యంలో జరిగే భారీ ధర్నాకు తరలివెళ్తున్న ఎర్రగడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు

కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా కాంగ్రెస్ ధర్నాకు తరలివెళ్లిన పార్టీ శ్రేణులు

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్షకు నిరసనగా టీపీసీసీ ఆధ్వర్యంలో తలపెట్టిన భారీ ధర్నాకు కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి దూడల రవి గౌడ్ ఆధ్వర్యంలో ఎర్రగడ్డ నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ పాలిత రాష్ట్రాలకే బడ్జెట్లో అధిక కేటాయింపులు చేసిందని, తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపిందని ఆరోపించారు. ప్రభుత్వ పాలనలో అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలి కాని ఇలా వివక్షను చూపడం బీజేపీకి సబబు కాదని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్షకు తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా నిరసనలు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ నయీముద్దీన్, దూడల మధు గౌడ్, శ్రీకాంత్, శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ రమాబాయి అంబేడ్కర్ అవార్డుకు భాపన్‌పల్లి రామస్వామి, భారతి దంపతుల ఎంపిక

పంజాగుట్ట, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): అమ్మ రమాబాయి అంబేడ్కర్ అవార్డుకు చింతలబస్తీకి చెందిన దంపతులు భాపన్ పల్లి రామస్వామి, భారతిలు ఎంపిక అయ్యారు. ఈ నెల 7న లోయర్ ట్యాంక్ బండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేయనున్న కార్యక్రమంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి వారికి అవార్డును అందజేయనున్నారు. డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 7న లోయర్ ట్యాంక్ బండ్ లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద అమ్మ రమాబాయి అంబేడ్కర్ 127 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం దళితుల అభ్యున్నతికి కృషి చేసిన వారికి అవార్డును అందజేస్తున్నామని వారు తెలిపారు.

● డైరీ ఆవిష్కరణ



తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ 2025 డైరీని ఆవిష్కరిస్తున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర కుమార్, అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గోపి, ప్రధాన కార్యదర్శి కడారు సురేందర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ రవీందర్ రెడ్డి, విజయలక్ష్మి. - పంజాగుట్ట, ఆంధ్రజ్యోతి

● అభినందన



దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ (డీఆర్‌యూసీసీ)సభ్యుడిగా నియమితులైన వేణుమాదవ్‌ను అభినందిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య. - పంజాగుట్ట, ఆంధ్రజ్యోతి



పోష్‌నాష్ పబ్‌లో సీజ్ చేసిన పాడైపోయిన ఆహార పదార్థాలు

పబ్‌లో ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): పబ్, ఖరీదైన రెస్టారెంట్, పబ్‌లో లోపలికి తొంగి చూస్తే వంట చేసే ప్రాంతం అంతా అపరిశుభ్రమే. పాడయిపోయిన సోయాసాజ్, పుట్టగొడుగులు, పురుగులుపట్టిన జీడిపప్పు, చివరకు ఎక్స్‌పైరీ అయిన అరెంజ్ జ్యూస్ సర్వ్ చేస్తున్నారంటే నమ్మి తీరాల్సింది. ఫుడ్ సెఫ్టీ టాస్క్‌ఫోర్స్ అధికారులు శనివారం సాయంత్రం జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 36 లోని పోష్‌నాష్ పబ్, కిష్కింద కిచెన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కిష్కింద కిచెన్ దుర్గంధంతో నిండిఉంది. ఆహార పదార్థాలను నిల్వ ఉంచే ఫ్రిడ్జిని చాలా కాలంగా శుభ్రం చేయనట్లు కనిపించింది. కూరగాయలు, రియల్ ఆరెంజ్ జ్యూస్, బటన్ మష్రూమ్, ఆవాలు డేట్ ఎత్తి పోయిన నిల్వ ఉంచినట్టు తేలింది. పోష్‌నాష్ పబ్‌లో పురుగులు పడిన జీడిపప్పు, ఇండస్ట్రీలో ఉపయోగించే సిట్రిక్ యాసిడ్, పాడయిపోయిన సోయాసాస్‌లు కనిపించాయి. రెండు రెస్టారెంట్ల నిర్వాహకులకు అధికారులు నోటీసులు జారీ చేశారు.

లక్ష డప్పుల ప్రదర్శనతో ప్రభంజనం సృష్టిస్తాం

● పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

పద్మారావునగర్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ఫిబ్రవరి 7న నిర్వహించబోయే వేల గొంతులు.. లక్ష డప్పుల భారీ సాంస్కృతిక ప్రదర్శన కేవలం తెలంగాణ రాష్ట్రమే కాకుండా యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణమాదిగ అన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ బోయగూడలోని అంబేడ్కర్, బాబుజగ్జీవన్‌రామ్ మల్టీపర్పస్ ఫంక్షన్‌హాలులో హైదరాబాద్ జిల్లా సన్నాహక సదస్సు ఆదివారం నిర్వహించారు. జబ్బార్ కాంప్లెక్స్ వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయనకు అభిమానంతో గజమాల వేసి కళాకారుల ఆటపాటలు, డప్పుచప్పుళ్లతో ఘనస్వాగతం పలికారు. ముందుగా దివంగత నేత కొండూరు రాజెల్లయ్య కోసం మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని డిమాండు చేస్తూ ఎమ్మార్పీఎస్ చేపట్టిన వేల గొంతులు.. లక్ష డప్పుల సభ విజయవంతం చేయాలన్నారు. లాల్‌బహదూర్ స్టేడియం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు భారీ ఎత్తున డప్పు కళాకారుల ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతీ ఇంటి నుంచి డప్పు చేతబట్టి వేల గొంతులు లక్ష డప్పులు ప్రదర్శనను విజయవంతం చేయాలన్నారు. అందరి కంటే ముందు తెలంగాణలో వర్గీకరణ చేస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి.. మాలల ఒత్తిడికి తలొగ్గి వర్గీకరణ చేయడంలో జాప్యం చేస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి ఐదు నెలలు గడిచిందని, వర్గీకరణ చేయకుండానే ఉద్యోగ నియామకాలను చేపట్టి మాదిగలకు తీవ్రమైన అన్యాయం చేశారని ఆరోపించారు. తనకు ఏ రాజకీయ పార్టీలో సభ్యత్వం లేదని, తమ వర్గీకరణకు ఎవరు సహకారం అందిస్తే వారికి తాము అండగా నిలుస్తామన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు కే.హేమలత, ఎల్.ప్రసన్నలక్ష్మి, రచయిత మిట్టపల్లి సురేందర్, జర్నలిస్టులు ఇస్మాయిల్, చంద్రశేఖర్, బీసీ నాయకులు పృథ్వీరాజ్‌యాదవ్, ఎమ్మార్పీఎస్ నాయకులు గోవింద్‌నరేశ్ మాదిగ, బొర్రా భిక్షపతి, నరసింహారావు, మల్లికార్జున్, అంజన్న, అశోక్ సనత్‌నగర్ మాదిగ హక్కుల అభివృద్ధి ఐక్యత జేఏసీ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను కలిసిన మంద కృష్ణ మాదిగ

రెజిమెంటల్‌బజార్: ఇటీవల గుండెపోటుకు గురైన సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్‌ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదివారం పరామర్శించారు. సికింద్రాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

రిని అన్వేషికి ఓయూ డాక్టరేట్



రిని అన్వేషి

తార్నాక, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): హైద్రాబాద్‌కు చెందిన రిని అన్వేషి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టాను పొందారు. ఓయూలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం విభాగంలో ప్రొ. నరేందర్ పర్యవేక్షణలో 'రోల్ ఆఫ్ మీడియా ప్రమోటింగ్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ఫర్ ద డెవలప్‌మెంట్ ఆఫ్ తెలంగాణ స్టేట్ యాన్ ఎక్స్‌ప్లోరేటరీ' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకుగాను డాక్టరేట్ పట్టా అందుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా తన పరిశోధనకు సహకరించిన అధ్యాపకులకు, కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



నృత్య ప్రదర్శన ఇస్తున్న చిన్నారులు

ఘనంగా ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): నల్లగుట్ట (ఓల్డ్) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం పాఠశాల ఆవరణలో ఇస్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య, గాన, ఆంగ్ల నాటక ప్రదర్శనలు ఆహూతులను ఆకర్షించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నాబత్తిని శౌరి మాట్లాడుతూ.. నల్లగుట్ట (ఓల్డ్) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల డిజిటల్ స్కూల్‌గా రూపాంతరం చెంది విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యా బోధనను చేస్తున్నామని, ఎటువంటి రుసుము లేకుండా పుస్తకాలు, యూనిఫాం, విద్యార్థులకు అవసరమైనవన్నీ దాతల సహకారంతో ఉచితంగా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఇస్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు హైమంతి, సభ్యులు శిల్పలతో పాటు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న రామకృష్ణతో టింకుగౌడ్

బోయిన్‌పల్లి ప్రాంతాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బోయిన్‌పల్లిని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జన్యావుల రామకృష్ణ అన్నారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 1వ వార్డు పరిధిలోని కంసారిబజార్, హనుమాన్‌నగర్‌లో ఆదివారం బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతీ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కంసారిబజార్, హనుమాన్‌నగర్, చిన్నతోకట్టలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానికులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతవారం బస్తీబాటలో కంసారిబజార్ ప్రజలకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తానని ఇచ్చిన మాట ప్రకారం పనులు ప్రారంభించామని తెలిపారు. బీజేపీ నాయకులు ఒక్కసారి మాటిస్తే దాని కోసం ఎక్కడివరకైనా వెళతారన్నారు. కార్యక్రమంలో టింకుగౌడ్-1, వార్డు అధ్యక్షుడు జైపాల్ రాకేష్, సీనియర్ నాయకులు బీజేపీ శంకర్, సునీత, అనిత, సంతోష్, దినేష్, సందీప్, హనుమాన్, నగర స్థానికులు గ్యారల కృష్ణగౌడ్, సంతోష్‌గౌడ్, దినేష్‌గౌడ్, శివాజీ, నరసింహ, కిషన్, మేరు విఠల్‌రావు, భగవాన్‌సింగ్, మేరు అమర్నాథ్, బలరాం, వెంకటేష్, దీపక్‌చంద్‌యాదవ్, శుభంయాదవ్, అక్షయ్, నిఖిల్ పాల్గొన్నారు.

సింగాడబస్తీ అధ్యక్షుడిగా అనిల్‌కుమార్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10 లోని సింగాడ బస్తీ అధ్యక్షుడిగా బస్తీ నేత జవ్వాది అనిల్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం బస్తీలో జరిగిన కార్యక్రమంలో బస్తీ సీనియర్ నేతలు, కమిటీ నేతలు బస్తీ అధ్యక్షుడిగా అనిల్‌కుమార్‌ను ప్రకటించారు. బస్తీ ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదల చేయగా ఎవరూ నామినేషన్ వేయకపోవడంతో అనిల్‌కుమార్ ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు బస్తీపెద్దలు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా సతీష్, ఉపాధ్యక్షుడిగా గంగరాజు, సలహాదారుగా ఎస్ఎన్.మూర్తి, సంయుక్త కార్యదర్శిగా సుధీర్ నియమితులయ్యారు. అనిల్‌కుమార్‌తో పాటు నూతన కమిటీ సభ్యులను బస్తీవాసులు సన్మానించారు.



సాయి సైబర్ హిల్స్‌లో మట్టి రోడ్డు



గుంతలమయమైన 100 ఫీట్ లింక్ రోడ్డు



సిద్ధి నాయకనగర్ ప్రధాన రోడ్డు దుస్థితి

రోడ్లు ఇలా.. ప్రయాణం ఎలా?

అధ్వానంగా మారిన కాలనీల రోడ్లు ● పట్టించుకోని అధికారులు

మోతీనగర్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పటంలో ఒక గుర్తింపు ఉన్న మహానగరం కానీ ఐటీ సెక్టార్‌కు కీలకమైన మాదాపూర్ ప్రాంతంలో పలు ప్రధాన రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది. పలు ప్రధాన రోడ్లు బీటలు వారి గుంతలమయమై దర్శనమిస్తున్నాయి, ఈ రోడ్లపై ప్రయాణించాలంటే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మరి కొన్ని ప్రాంతాలల్లో రోడ్లు లేక మట్టి రోడ్లపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో ఆ ప్రాంత ప్రజలు అవస్థలు పడుతున్నారు. మాదాపూర్‌లోని సాయి సైబర్ హిల్స్ చందా నాయక్ తండా, 100 ఫీట్ లింక్ రోడ్డు, తదితర ప్రాంతాల్లో అసలు రోడ్లు నిర్మాణమే చేపట్టకపోవడంతో ఆ రోడ్లన్నీ గ్రామాల్లో పొలాలకు వెళ్లే రోడ్ల కన్నా దారుణంగా మారాయి. మట్టి రోడ్లపై వాహన రాకపోకలు జరిపే సమయంలో దుమ్ము ధూళితో ఆ ప్రాంతమంతా కాలుష్యం అవుతుంది. దీంతో ఆ ప్రాంతంలో నివసించే ప్రజలు శ్వాస కోస సంబంధిత వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. కేపీహెచ్‌బీ నుంచి పర్వత్‌నగర్ మీదుగా మాదాపూర్‌కు వెళ్లే క్రైతలాపూర్ ఫ్లై ఓవర్ రోడ్డు, సిద్ధి వినాయక నగర్ ప్రధాన రోడ్డు సైతం బీటలు వారి గుంతలమయం కావడంతో నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ రోడ్డుపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి అధ్వానంగా తయారైన రోడ్ల సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



చందానాయక్ తండాలోని మట్టి రోడ్డు దుస్థితి



మొదటి సొసైటీ ఆఫ్ పీరియాపరేటివ్ ఫిజిషియన్ అనస్థీషియాలజిస్ట్స్ (సాప్పా)లో పాల్గొన్న సభ్యులు

అనస్థీషియాలజిస్టులు నైపుణ్యం గల వైద్యులు

● మార్చి 22, 23 తేదీల్లో ప్రథమ సమావేశం

● సాప్పా అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): అనస్థీషియాలజిస్టు చాలా నైపుణ్యం గల వైద్యులు, చాలా దేశాల్లో వారికి మంచి గుర్తింపు ఉంది. సమర్థులైన వైద్యులుగా పరిగణిస్తారు. కానీ మనదేశంలో అలా పరిగణించడం లేదని, ఎందుకు ఆ దిశగా దృష్టి సారించడం లేదని సొప్పా అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ నూతుల పేర్కొన్నారు. మొదటి సొసైటీ ఆఫ్ పీరియాపరేటివ్ ఫిజిషియన్ అనస్థీషియాలజిస్ట్స్ (సొప్పా) సభ్యుల సమావేశం బేగంపేటలోని అనంత పునరావాస కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ.. మత్తుమందు ఇచ్చే వైద్యుడిని పూర్తి సమర్థుడైన వారిగా పరిగణిస్తారన్నారు. అనస్థీషియా రంగంలో విస్తృతమైన శిక్షణతో పూర్తి అర్హత కలిగిన వైద్యులని, ముఖ్యమైన సంకేతాలను పర్యవేక్షించడం ద్వారా శస్త్ర చికిత్స సమయంలో రోగి వైద్య పరిస్థితిని నిర్వహించడానికి వారిని అనుమతిస్తుందన్నారు. శస్త్ర చికిత్స ప్రక్రియ సమయంలో నొప్పి నిర్వహణలో ప్రత్యేకత కలిగిన వైద్యులన్నారు. ఒక అనస్థీషియాలజిస్టు శస్త్రచికిత్సకు ముందు, తర్వాత రోగి సంరక్షణను నిర్వహించే ఒక పీరియోపరేటివ్ వైద్యుడని, పీరియాపరేటివ్‌లో రోగి మొత్తం వైద్య నిర్వహణకు వారు బాధ్యత వహిస్తారని అన్నారు. రోగుల సంరక్షణకు తాము కూడా సమానంగా బాధ్యత వహిస్తామన్నారు. సొసైటీని నమోదు చేశామని, మార్గదర్శకాలను రూపొందిస్తున్నామని డాక్టర్ రాజనర్సింగ్‌రావు తెలిపారు. సొప్పా, ఏఐజీ సంయుక్తంగా మార్చి 22, 23 తేదీల్లో హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో ప్రథమ పీరియాపరేటివ్ మెడిసిన్ కాన్‌క్లేవ్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు వేల మందికి పైగా అనస్థీషియాలజిస్టులు, భారతదేశంలో లక్ష మంది ఉన్నారన్నారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలజిస్ట్స్ 30 వేల మంది సభ్యులను కలిగి ఉన్నారని తెలిపారు. ఇది చాలా ముఖ్యమైన, క్లిష్టమైన వైద్య రంగమన్నారు. ఈ సందర్భంగా వైద్యులు రాజా నర్సింగ్‌రావు, కళ్యాణి, ఎం చంద్రశేఖర్, ఆర్ గోపీనాథ్, పి.సురేంద్ర, మణిమాలరావులతో కలిసి ఆయన మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసిఐ)కి విజ్ఞప్తి చేశారు.

కనకదుర్గమ్మపై పాట ఆవిష్కరణ



సీడీని ఆవిష్కరిస్తున్న జనార్దనమూర్తి, శంకరనారాయణ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): హాస్యబ్రహ్మగా ప్రసిద్ధి పొందిన ప్రముఖ పాత్రికేయుడు శంకర నారాయణ కనకదుర్గమ్మపై విశేషమైన భక్తితో వీనుల విందయిన చక్కటి పాటను రాశారని త్యాగరాయగాన సభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అన్నారు. ఇదే కాకుండా శంకరనారాయణ అనేకమంది దేవుళ్ల మీద 35 శతకాలు రాశారన్నారు. శంకరనారాయణ కనకదుర్గమ్మ మీద రాసిన పాట ఆడియో సీడీని త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. జనార్దనమూర్తి మాట్లాడుతూ, ఈ పాటకు పాటల రచయిత, స్వరకర్త రాయారావు విశ్వేశ్వర్‌రావు స్వరకల్పన చేసి అద్భుతంగా గానం చేశారని అభినందించారు. శంకరనారాయణ మాట్లాడుతూ, కనకదుర్గమ్మ అంటే తనకు ప్రత్యేకమైన భక్తి ప్రపత్తులున్నాయన్నారు. పాటను మనస్సుకు హత్తుకునేలా రాయారావు విశ్వేశ్వర్‌రావు స్వరపరచిభక్తి పరవశం పొందేట్లు గానం చేశారన్నారు. ఇందుకు దోర్బల లిఖిత్ మంచి సంగీతం అందించారన్నారు. కార్యక్రమంలో గుండవరపు గీతాదేవి, పేరి అన్నపూర్ణ, శ్రీరామ్ పాల్గొన్నారు.

నేడు ఉజ్జయినీ మహాకాళి ఉత్సవాలు



ఉజ్జయినీ మహాకాళి దేవాలయం

అడ్డగుట్ట,ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): తుకారాంగేట్ ఇందిరాలక్ష్మినగర్ బస్తీలో ఉన్న ఉజ్జయిని మహాకాళి వార్షిక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు. ఈనెల 3న శత కలశాభిషేకం, ఉదయం ఆరు గంటలకు గణపతిపూజ, ఎనిమిది గంటలకు శత కలాశాభిషేకం, ఉదయం 10 గంటలకు చండీ హోమం, 12 గంటలకు అన్నదానం, సాయంత్రం ఆరు గంటలకు కుంకుమార్చన వంటి పూజలు నిర్వహిస్తారని తెలిపారు. అదే విధంగా ఆలయంలోని ఉమామహేశ్వరస్వామి 10వ వార్షిక కార్యక్రమంలో భాగంగా ఉదయం ఆరు గంటలకు గణపతి అభిషేకం, గణపతి పూజ అమ్మవారికి పంచామృతాభిషేకం వంటిపూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏకాదశ రుద్రాభిషేకము వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ధర్మకర్తలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల క్రితం బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇంపీరియల్ గార్డెన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగరాజు(27) అనే యువకుడు మృతి చెందాడని ఎస్‌ఐ గిరిధర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సిక్‌విలేజ్ మడ్‌ఫోర్టుకు చెందిన మృతుడు ర్యాపిడోలో పని చేస్తుంటాడు. రోజులాగే తన బైక్ పైన వెళ్తున్న క్రమంలో ఎదురుగా వచ్చిన బొలెరో వాహనం అతడి బైక్‌ను ఢీకొట్టగా గాయాలపాలైన అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఐతే తనకు ఏమీ కాలేదని నాగరాజు ఇంటికి వెళ్లిపోయాడని, మరుసటిరోజు అతని పరిస్థితి విషమించడంతో ఆదివారం తెల్లవారుజామున కుటుంబసభ్యులు అతడిని ఆస్పత్రిలో చేర్పించారు. అయితే చికిత్స పొందుతూ నాగరాజు మృతి చెందాడు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కిందపడి ఒకరి ఆత్మహత్య



మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ఆదివారం చోటు చేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం నెంబరు1 లో కాజీపేట్ వైపున ఫుట్‌ఓవర్ బ్రిడ్జి దగ్గర ఆదివారం గుర్తుతెలియని 35 ఏళ్ల వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు దొరకలేదని రైల్వే పోలీసులు తెలిపారు. ఈ వ్యక్తి ఫొటో చూసిన బంధువులు, స్నేహితులు 94400 83160లో సమాచారం ఇవ్వాలని కోరారు. కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



పూజలు నిర్వహిస్తున్న విష్ణువర్దన్‌రెడ్డి

వైభవంగా పెద్దమ్మ తల్లి వార్షిక రథోత్సవం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి 31వ వార్షిక రథోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతించారు. సాయంత్రం అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించారు. ఈనెల 4న రథసప్తమిని పురస్కరించుకొని రథోత్సవం నిర్వహించనున్నారు. పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

● గ్యార్వీ ఉత్సవాలు



ఆర్పీ రోడ్డులోని సిటీలైట్ చౌరస్తా వద్ద గల దర్గాలో నిర్వహించిన గ్యార్వీ ఉత్సవాలలో పాల్గొని అన్నదానం చేస్తున్న మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లికార్జున గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ప్రేమ్‌కుమార్, గౌరీశంకర్, వినయ్‌కుమార్, మహేష్, అర్జున్, శివకుమార్, నిర్వాహకులు జావిద్, శివ తదితరులు పాల్గొన్నారు.

\- రాంగోపాల్‌పేట్, ఆంధ్రజ్యోతి

పబ్లిక్ సర్వీస్ పరీక్షల కోసం మంచి పుస్తకం

ఖైరతాబాద్ ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): తాను ఐఏఎస్ కావడానికి సహస్ర పూర్ణ చంద్ర సాహితీ వేత్త ఎస్‌వి సాహిత్య పుస్తకాలు దోహదపడ్డాయని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారులు కేవీ రమణాచారి అన్నారు. ఆదివారం యువభారతి సాహితి సంస్కృతిక సంస్థ, నవ్య సాహితి సమితిల ఆధ్వర్యంలో లకడికపూల్ ఐఐఎంసీ కళాశాలలో 'తెలుగు వెలుగు' కార్యక్రమం నాలుగవ సమావేశం జరిగింది. ఇందులో ఆచార్య ఎస్‌వి రామారావు రచించిన శత జయంతి సాహితీ మూర్తులు గ్రంథాన్ని రమణాచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పుస్తకం పబ్లిక్ సర్వీస్ పరీక్షలు రాసేవారికి చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన నాలుగు ప్రాంతాలకు చెందిన కవుల వివరాలున్నాయన్నారు. కార్యక్రమంలో శారదా విజయం సాహిత్య రూపకం ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. సభాధ్యక్షులుగా ప్రొఫెసర్ వంగపల్లి విశ్వనాథం వ్యవహరించగా నవ్య సాహితీ సమితి అధ్యక్షుడు డాక్టర్ ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.



నగరంలోని హైటెక్ సిటీలో పువ్వుల నుంచి మకరందాన్ని ఆస్వాదిస్తున్న సన్‌బర్డ్. ఈ దృశ్యం 'ఆంధ్రజ్యోతి' ఫొటోగ్రాఫర్ తన కెమెరాలో బంధించారు.

అలరించిన త్యాగరాజ కీర్తనలు

● శిల్పారామంలో సంగీతోత్సవానికి హాజరైన గవర్నర్



త్యాగరాజ ఆరాధనా సంగీతోత్సవంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

మాదాపూర్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): త్యాగరాజ ఆరాధనా సంగీతోత్సవం (హెచ్‌టీఏఎంఎఫ్-2025) ముగింపు ఉత్సవాలు మాదాపూర్ శిల్పారామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంస్కృతి ఫౌండేషన్ ప్రసిద్ధ కర్ణాటక వాయులీన విద్వాంసులు, 'నాదసుధార్ణవ' పద్మశ్రీ డా.అన్నవరపు రామస్వామిని గురుసన్మానంతో గౌరవించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ మాట్లాడుతూ.. స్వయంకృషితో వందలాది మంది శిష్యులని తీర్చిదిద్దటంతో కర్ణాటక శాస్త్రీయ సంగీతానికి ఆయన చేసిన అపారమైన సేవలను కొనియడారు. సంస్కృతి ఫౌండేషన్ తరఫున గండపెండేరాన్ని బహూకరించారు. దేశవిదేశాల నుంచి వచ్చిన 600 మందికి పైగా సంగీతకారులు సంప్రదాయ వేదికపై కలిసికట్టుగా త్యాగరాజస్వామి ఘనరాగ పంచరత్న కీర్తనలని ఆలపించారు. హనుమత్సమేత సీతారామలక్ష్మణుల, త్యాగరాజస్వామి ఉత్సవ మూర్తులకి అభిషేకసేవ, ప్రసిద్ధ చిత్రకారులతో గాత్ర చిత్రసమ్మేళనం నిర్వహించారు. షణ్ముఖప్రియ, హరిప్రియల సుమధురగాత్రం పరిసరాలని భక్తిభావంతో ప్రతిధ్వనింపచేశాయి. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక సంచాలకులు మామిడి హరికృష్ణ, ఏఐఆర్ఏ యూనివర్సిటీ, కాలిఫోర్నియా సీఈఓ కూచిబొట్ల ఆనంద్‌మోహన్ ఓరుగంటి తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మహేశ్వర్‌రెడ్డి, పాండుయాదవ్

సొంత నిధులతో రజక సంఘం కమ్యూనిటీహాలు

బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): బోయిన్‌పల్లి దోబీఘాట్‌లో రజక సంఘానికి వాగ్ధానం చేసిన విధంగా తన సొంత నిధులతో రజక సంఘం కమ్యూనిటిహాలు నిర్మాణం చేపడుతున్నట్లు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి అన్నారు. కంటోన్మెంట్ బోర్డు 1వ వార్డు పరిధిలోని బోయిన్‌పల్లి దోబీఘాట్‌లో రజక సంఘానికి నూతనంగా కమ్యూనిటీహాలు నిర్మాణానికి ఆదివారం బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రజక సంఘం సభ్యులకు కమ్యూనిటిహాలు నిర్మాణానికి ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణం పూర్తయ్యే వరకు నిధులు సమకూర్చుతామని తెలిపారు. అదేవిధంగా 1వ వార్డులోని న్యూబోయిన్‌పల్లి ఆశీష్ గార్డెన్స్ ఏరియాలోని ప్రధాన రహదారి నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం విషయమై కంటోన్మెంట్ బోర్డు సీఈవో మదుకర్ నాయక్‌కు విజ్ఞప్తి పత్రం అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా వార్డులోని ప్రదాన రహదారి నుండి స్మశాన వాటిక వరకు సిసి రోడ్లు నిర్మించడానికి బోర్డు నుండి 50 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. త్వరలోనే ఈ రోడ్డు నిర్మాణాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రమేష్, రాజు, కిషోర్, వీర, కృష్ణ, రమేష్, నర్సింగ్, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, సుభాష్, లీష్, నాగ, బాల్‌రాజ్, మధు, అశోక్, నరేందర్, నగేష్, హన్మంతు, పెంటన్న, ప్రభాకర్, సత్తెయ్య, బాబన్న, మహేష్, సురేష్, రేణుక, రాజక్క పాల్గొన్నారు.